క్లుప్తంగా

ఓటరు స్లిప్పులు పంపిణీ



ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న ఆఫీసర్

నిజాంపేట(మెదక్): మండలంలోని పలు గ్రామాల్లో గురువారం కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల నిమిత్తం ఓటర్లకు సెక్టర్ ఆఫీసర్ శ్రీనివాస్ ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్లు ఓటు వేసే సమయంలో ఓటరు స్లిపులు తీసుకోని వెళ్లాలని చెప్పారు. దీంతో పాటు ఏదైనా గుర్తింపు కార్డును తీసుకువెళ్లాలని తెలిపారు. ప్రతీ ఓటర్ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతోనే అభివృద్ధి

చిలప్‌చెడ్(నర్సాపూర్): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఫైజాబాద్, బండపోతుగల్ గ్రామాల్లో మండల కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పండరి, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, శశికాంత్, విఠల్‌రెడ్డి, రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ 'పేట' అధ్యక్షుడిగా భానుగౌడ్

పెద్దశంకరంపేట(మెదక్): యూత్ కాంగ్రెస్ పెద్దశంకరంపేట పట్టణ అధ్యక్షుడిగా భానుగౌడ్‌ను నియమించినట్లు నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కర్నె శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా భానుగౌడ్ మాట్లాడుతూ.. యూత్ కాంగ్రెస్ పేట పట్టణాధ్యక్షుడిగా నియమించినందుకు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు సురేశ్ షెట్కార్, నారాయణఖేడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్లోళ్ల సంజీవరెడ్డి, జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యుడు నగేశ్ షెట్కార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేశ్ షెట్కార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సాగర్ షెట్కార్, కాంగ్రెస్ పేట పట్టణాధ్యక్షుడు గంగారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు

మెదక్ (నిజాంపేట): కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయ మని మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. మండలంలోని రాంపూర్, నందగోకుల్, నగరం, చల్మెడ, నస్కల్ గ్రామాల్లో గురువారం మైనంపల్లి రోహిత్‌రావు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాంపూర్ సర్పంచ్ రజితకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రచారంలో పార్టీ జిల్లా కార్యదర్శి మహేందర్, రామచంద్ర గౌడ్, దాత్రిక మారుతి, వినోద్, బాలయ్య, నరేందర్, మధుసూదన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గోపాల్, నరేశ్, వెల్దుర్తి వెంకటేశ్‌గౌడ్, జాల శ్రీకాంత్, అజయ్, రాజు, కాకి రాజయ్య, కరుణాకర్, కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

నిజాంపేట(మెదక్): రాష్ట్ర అభివృద్ధి బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మావురం రాజు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అభి, రవీందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు ఓటు వేయండి

మనోహరాబాద్(తూప్రాన్): రాష్ట్రంలో బీఆర్‌ఎస్ విజయం ఖాయమని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్, టూరిజం మాజీ చైర్మన్లు ఎలక్షన్‌రెడ్డి, భూపతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలో పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. రంగాయపల్లిలో ఇంటింటికి తిరుగుతూ.. కేసీఆర్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ర్యాకల శేఖర్‌గౌడ్, తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పురం మహేశ్, సర్పంచ్‌లు నాగభూషణం, నర్సయ్య, ఉప సర్పంచ్‌లు నవీన్‌చారి, శ్రీహరిగౌడ్, నాయకులు పెంటాగౌడ్, కృష్ణాగౌడ్, వెంకటేశ్, మహేశ్ , దాసరి నరేశ్, రమేశ్‌గౌడ్, ఉదయ్, మోంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ లో చేరిన పటాన్‌చెరు బీజేపీ నేత గడీల శ్రీకాంత్ గౌడ్



బీఆర్‌ఎస్‌లో చేరిన నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి, ఆమె భర్త సురేశ్‌నాయక్



బీఆర్‌ఎస్‌లో చేరిన నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ సునీత

నర్సాపూర్‌లో గురువారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో పటాన్‌చెరు బీజేపీ నేత గడీల శ్రీకాంత్‌గౌడ్, ఎంపీపీ జ్యోతి, ఆమె భర్త సురేశ్ నాయక్, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ సునీత తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. – నర్సాపూర్

ఓటుహక్కు వినియోగించుకోవాలి



చిన్నశంకరంపేట మోడల్ స్కూల్‌లో మాక్ పోలింగ్



రామాయంపేట మంజీరా విద్యాలయంలో ఓటు వేయడానికి క్యూలో ఉన్న విద్యార్థులు

చిన్నశంకరంపేట(మెదక్): అందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీదేవి అన్నారు. మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్ అండ్ కాలేజీలో గురువారం మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సంజీవ్‌కుమార్, శివ, శ్రీనివాస్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): రామాయంపేటలోని మంజీరా విద్యాలయంలో మాక్ పోలింగ్ నిర్వహించారు. అసలు ఎన్నికల ప్రక్రియను తలపించేలా విద్యార్థులు వ్యవహరించారు. నామినేషన్ దాఖలు చేయడం ప్రచారం చేయడంతో పాటు ఓటు వేశారు. పాఠశాల హెచ్‌ఎం సురేశ్, కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈటలను మెజార్టీతో గెలిపించాలి

మనోహరాబాద్(తూప్రాన్): ఈటలను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షుడు నరేందర్‌చారి అన్నారు. గురువారం మండలంలోని వెంకటాపూర్ అగ్రహారం, రామాయపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు అజయ్, వెంకటేశ్‌గౌడ్, మల్లేశ్, నరేశ్‌గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మేధాశక్తి



పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న ప్రిన్సిపాల్

కౌడిపల్లి(నర్సాపూర్): పుస్తక పఠనంతో మేధాశక్తి పెరుగుతుందని ప్రిన్సిపాల్ శివప్రసాద్ అన్నారు. మండలంలోని తునికి ఎంజేపీ (మహాత్మ జ్యోతిబా పూలే) బీసీ గురుకుల పాఠశాలలో గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అనంతరం పుస్తక ప్రదర్శనను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పవన్, విక్రమ్, శ్రీనివాస్, రాజశేఖర్, లైబ్రేరియన్ సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సుల కొరతతో ప్రయాణికుల ఇక్కట్లు



బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట మీదుగా హైదరాబాద్‌తో పాటు నిజామాబాద్ వైపుకు వెళ్లే బస్సులు తక్కువగా వచ్చాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. నిజామాబాద్ జిల్లాలోని పలు డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు ఎన్నికల ప్రచార సభలకు వెళ్లాయి. హైదరాబాద్, నిజామాబాద్ వెళ్లే బస్సులు తక్కువ సంఖ్యలో నడిపించారు. చేగుంట నుంచి పలు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు గంటల తరబడి బస్టాండ్‌లో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి నిరంతరం ప్రయాణికులు తిరిగే రూట్లల్లో తగినన్ని బస్సులు నడిపించాలని ప్రజలు కోరారు.

బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు



అనిల్ కుమార్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, అభ్యర్థి సునీతారెడ్డి



బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులతో సునీతారెడ్డి

హత్నూర(సంగారెడ్డి): కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్‌ను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి గురువారం పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. హత్నూర మండలం సాదులనగర్ గ్రామ శివారులోని ఓ గెస్ట్‌హౌస్‌కు సునీతారెడ్డి, మదన్‌రెడ్డి నాయకులతో కలిసి వచ్చి ఆయనను బీఆర్‌ఎస్ పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్సింలు, జెడ్పీటీసీ ఆంజనేయులు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు తలారి రాజేందర్, సొసైటీ డైరెక్టర్ కృష్ణ, సర్పంచ్ భాస్కర్‌గౌడ్, నాయకులు విజయ్ కుమార్, శ్రీకాంత్, నర్సింగరావుతో పాటు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని దామరంచ గ్రామానికి చెందిన పలువురు యువకులు గురువారం నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

హత్నూర(సంగారెడ్డి): మండలంలోని గుండ్లమాచనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది నాయకులు కార్యకర్తలు బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకట్రెడ్డి, గుండ్ల మాచర్ల గ్రామానికి చెందిన నాయకులు అరుంధతి రెడ్డి, శంకర్, నర్సింగ్ రావుతో పాటు నాయకులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కూకుట్లపల్లి మాజీ ఉపసర్పంచ్ రాజారావుతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు బట్టయ్య, వెంకన్న, ముర్షద్ తదితరులు పాల్గొన్నారు.



హత్నూర: పార్టీలో చేరిన వారితో సునీతారెడ్డి



కౌడిపల్లి(నర్సాపూర్): కూకుట్లపల్లిలో..

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- బీఆర్‌ఎస్ మాటలు నమ్మొద్దు
- నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి



కౌడిపల్లిలో మాట్లాడుతున్న నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి



కౌడిపల్లి(నర్సాపూర్): మహ్మద్‌నగర్‌లో..



ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న రాజిరెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, బీఆర్‌ఎస్ మాటలు నమ్మొద్దని నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. గురువారం కౌడిపల్లిలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014, 2018 ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ వచ్చి అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సీఎం కేసీఆర్ ఏ హక్కుతో ఇక్కడికి వచ్చారని ప్రశ్నించారు. లక్ష ఎకరాలకు కాళేశ్వరం సాగు నీరు ఇస్తామని ఒక్క ఎకరాకు కూడా ఇవ్వలేదన్నారు. కాళేశ్వరం, రిజనల్‌రింగ్ రోడ్డులో రూ. కోట్లు విలువ చేసే భూములు కోల్పోయిన రైతులకు సరైన నష్టపరిహారం, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదన్నారు. కళాశాలలు కూడా నిర్మించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధ్వాన రోడ్లతో ప్రజలు ఇబ్బందులు బాధపడుతున్నారని వాపోయారు. భారీ మెజార్టీతో గెలిచిన వ్యక్తిని కాదని ఓడిపోయిన సునీతారెడ్డికి పార్టీ టికెట్ ఎలా ఇచ్చారని అన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, అందరిని పార్టీ ఆదుకుంటుందని చెప్పారు. అనంతరం టీపీసీసీ డెలిగెట్ ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని సునీతారెడ్డి మోసం చేసి పోయిందని ఆమెను ఓడించి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ నాయకులు భూకబ్జాలు, మట్టి మాఫియా, ఇసుక మాఫియా చేసి కోట్లు సంపాదించారని అన్నారు. బీఆర్‌ఎస్ నోట్ల కట్టలతో ఎన్నికలకు వస్తున్నారని అక్కడ డబ్బులు తీసుకొని, చేతిగుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. అంతకు ముందు రేణుకా ఎల్లమ్మదేవి ఆలయంలో రాజిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చిలుముల సుహాసినిరెడ్డి, శేషసాయి రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధవి, సుజాత, హంసీబాయ్, వివిధ మండలాల అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, మల్లేశం, మల్లేశంగౌడ్, కృష్ణ, నర్సింహారెడ్డి, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు ధన్‌సింగ్, చంద్రం కృష్ణాగౌడ్, సుధీర్‌రెడ్డి, రఘు, ప్రవీణ్‌రెడ్డి, పాషా, శ్రీనివాస్‌గౌడ్, వీరేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

మండల కేంద్రమైన కౌడిపల్లిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిని గెలిపించాలని చిలుముల సుహాసినిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ నాయకులు, మహిళా కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి చేతిగుర్తుకు ఓటువేసి రాజిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలతో ప్రజలకు న్యాయం చేస్తుందని చెప్పారు. బీఆర్‌ఎస్ మాయమాటలు నమ్మొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణాగౌడ్, హంసీబాయ్, తదితరులు పాల్గొన్నారు.

చేరికలు

మండలంలోని మహ్మద్‌నగర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఫారుక్‌తో పాటు పంచాయతీ పరిధిలోని కన్నారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు, నాయకులు కృష్ణ, అనీల్ తదితరులు పాల్గొన్నారు.



కౌడిపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న సుహాసినిరెడ్డి

కేసీఆర్ బహిరంగ సభకు తరలిన నాయకులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల నుంచి గురువారం నర్సాపూర్‌లో నిర్వహించిన సీఎం కేసీఆర్ బహిరంగ సభకు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో మండలాధ్యక్షుడు రామాగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, మండల ఎంపీటీసీల ఫక్షరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎల్లం, సొసైటీ వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి, నాయకులు మహిపాల్‌రెడ్డి, కాంతారావు, నాయికోటి రాజు, లింగం, జీవులనాయక్ ఆధ్వర్యంలో గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.

కొల్చారం(నర్సాపూర్): నర్సాపూర్ బీఆర్‌ఎస్ సభకు మండలం నుంచి వెళ్లిన వారిలో రంగంపేట నుంచి డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, సంగాయిపేట నుంచి మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా, ఎనగండ్ల నుంచి సర్పంచ్ వీరారెడ్డి, ఎంపీపీ మంజుల, తుక్కాపూర్ నుంచి తదితర నాయకులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ నర్సాపూర్‌కు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): నర్సాపూర్‌లో గురువారం జరగనున్న సీఎం సభకు మండలం నుంచి భారీగా బీఆర్‌ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలం నుంచి సుమారు 3 వేల మంది బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో సీఎం సభకు తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

◆ కాంగ్రెస్ వైపు ప్రజల చూపు

తూప్రాన్: కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తాయని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని గుండ్రెడ్డిపల్లి, గౌడిగుడెం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

◆ మెరుగైన సేవలు అందించాలి

సిద్దిపేటకమాన్: ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలని ఆర్టీసీ సిద్దిపేట డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట, దుబ్బాక డిపోలో ఉత్తమ సేవలు అందించిన 46 మంది సిబ్బందికి గురువారం ప్రగతి చక్రం అవార్డు కార్యక్రమంలో భాగంగా ప్రశంసపత్రాలను ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ సర్వీస్‌లో ఎలాంటి రోడ్డు ప్రమాదం జరగకుండా విధులు నిర్వర్తించిన సిద్దిపేట డిపోనకు చెందిన డ్రైవర్ బీఎస్ రెడ్డి, దుబ్బాక డిపోనకు చెందిన డ్రైవర్ మల్లయ్యను సన్మానించారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

◆ నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దుబ్బాకరూరల్: మండలంలోని ఆరెపల్లి, పోతారం, అచ్చుమాయిపల్లి, కమ్మర్‌పల్లి, గంభీర్‌పూర్, శిలాజీనగర్, వెంకటగిరితండా, పెద్దచీకోడ్, లచ్చపేట, రామక్కపేట గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రామాంజనేయులు తెలిపారు. విద్యుత్ తీగలకు ఆనుకొని ఉన్న చెట్ల కొమ్మలు నరికి వేస్తున్నందున ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటను వరకు విద్యుత్ ఉండదని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

◆ 'అమరుల కుటుంబాలకు అన్యాయం'

కొండపాక(గజ్వేల్): అమరుల కుటుంబాలను మోసం చేసిన సీఎం కేసీఆర్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని తెలంగాణ అమరుల కుటుంబాల రాష్ట్ర అధ్యక్షుడు, గజ్వేల్ అభ్యర్థి మేకల రఘుమారెడ్డి కోరారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. మలిదశ రాష్ట్ర సాధనలో 1,386 మంది యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి యుగతులసీ పార్టీ తరఫున పోటీ చేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో అమరవీరుల కుటుంబాల సభ్యులు ధనలక్ష్మి, సరిత, మమత, మోహన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

◆ ప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దు

కొండపాక(గజ్వేల్): ప్రతిపక్షాలను నమ్మి పరేషాన్ కావొద్దని జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ పేర్కొన్నారు. మండలంలోని మర్పడ్గలో మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ దుర్గయ్య ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం చేశారు.

◆ జోరుగా బీజేపీ ప్రచారం

తొగుట(దుబ్బాక): బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా మండలంలోని చందాపూర్‌లో గురువారం సర్పంచ్ నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సమస్యలపై ప్రభుత్వాన్ని శాసనసభలో నిలదీసి నిధులు మంజూరు చేయించిన ఘనత రఘునందన్‌రావుకే దక్కిందని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు నవీన్, శ్రీకాంత్, చైతన్య పాల్గొన్నారు.